# గెలిచినా 'గండం' తప్పదా?




అభ్యర్థుల మెడకు 'పోస్టర్ల' ఉచ్చు!
నియమావళిని బేఖాతరు చేసిన నేతలకు తప్పని చట్టపరమైన చిక్కులు!
ఫలితాల ముందే 'అనర్హత' భయం.. మంథనిలో నిబంధనల ఉల్లంఘనపై అధికారుల నివేదికలే కీలకం!

**మంథని ఫిబ్రవరి 12 వుదయం ప్రతినిధి**

మున్సిపల్ ఎన్నికల నగారా ముగిసి, అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైంది. గెలుపుపై అభ్యర్థులు ధీమాగా ఉన్నప్పటికీ, క్షేత్ర స్థాయిలో జరిగిన ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలు ఇప్పుడు వారికి పదవి గండాన్ని తీసుకువచ్చాయి. పోలింగ్ ముగిసి 24 గంటలు దాటినా పట్టణం లోని ప్రధాన కూడళ్లలో, ముఖ్యంగా పోలింగ్ కేంద్రాలకు సమీపంలో ఇంకా దర్శనమిస్తున్న పోస్టర్లు, గెలిచే అభ్యర్థుల పదవికే ఎసరు పెట్టేలా కనిపిస్తు న్నాయి.150 మీటర్ల 'మైండ్ గేమ్'.. రివర్స్ అయ్యే ఛాన్స్!3వ వార్డులో పోలింగ్ కేంద్రానికి కేవలం 150 మీటర్ల దూరంలో కనిపించిన ప్రచార చిత్రాల అంశం ఇప్పుడు రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి చేరింది. 100 మీటర్ల నిబంధనను తప్పించుకోవడానికి ప్లాన్ చేసిన అభ్యర్థులకు సైలెంట్ పీరియడ్ నియమం శాపంగా మారబోతోంది. చట్టం చెబుతోందిప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 (RP Act) సెక్షన్ 126 ప్రకారం,సైలెంట్ పీరియడ్‌లో పట్టణమంతా నిశ్శబ్దంగా ఉండాలి. 100 మీటర్ల వెలుపల ఉన్నా సరే, ఓటరును ప్రభావితం చేసేలా ప్రచార చిత్రాలను ఉంచడం చట్టరీత్యా నేరం.గెలిచినా పదవి ఊడే ప్రమాదం?న్యాయ నిపుణుల హెచ్చరికల ప్రకారం,అభ్యర్థి గెలిచిన తర్వాత కూడా ఈ ఉల్లంఘ నలు వారిని వెంటాడుతాయి. నిబంధనలు ఉల్లంఘించి ఓటర్లను ప్రభావితం చేశారని ప్రత్యర్థులు కోర్టులో కేసు వేస్తే, విచారణలో అది నిజమని తేలితే గెలిచిన అభ్యర్థి ఎన్నికను కోర్టు రద్దు చేసే అధికారం ఉంది. నిబంధనలు బేఖాతరు చేసినందుకు ఎన్నికల కమిషన్ సదరు అభ్యర్థిని భవిష్యత్తులో పోటీ చేయకుండా అనర్హుడిగా ప్రకటించవచ్చు.

ఇప్పటికైనా అధికారుల కళ్లు తెరచి ప్రచారం సాగించిన వారిపై FIR నమోదు చేసి ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు చర్యలు తీసుకుంటే గెలిచిన పదవి ఊడే ప్రమాదం పొంచి ఉంది

---

### తాటి దుర్గమ్మ మరణం పట్ల పుట్ట

# దంపతుల దిగ్బ్రాంతి



మృతురాలి పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించిన పుట్ట మధూకర్ – శైలజ

**మంథని ,ఫిబ్రవరి 12**

**వుదయం ప్రతినిధి**

మంథని పట్టణం గంగాపూరి కాలనీకి చెందిన తాటి దుర్గమ్మ మరణం పట్ల మంథని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు పుట్ట మధూకర్ మరియు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ దంపతులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. దుర్గమ్మ మరణ వార్త తెలిసిన వెంటనే వారు గంగాపూరిలోని మృతురాలి నివాసానికి రుకున్నారు.నివాళులు మరియు పరామర్శదుర్గమ్మ పార్థివదేహానికి పుట్ట దంపతులు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పలకరించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. "కుటుంబంలో పెద్దదిక్కును కోల్పోవడం ఎంతో బాధాకరం. ఈ కష్ట సమయంలో మీ కుటుంబానికి మేము అండగా ఉంటాం" అని వారు ధైర్యం చెప్పారు.ప్రజల కష్టసుఖాల్లో తోడుగా..ఎప్పుడూ ప్రజల మధ్య ఉంటూ, వారి కష్టాల్లో భాగస్వాములయ్యే పుట్ట దంపతులు.. ఎన్నికల హడావిడి ముగిసిన వెంటనే సామాన్య కార్యకర్త ఇంట్లో జరిగిన ఈ విషాదానికి స్వయంగా హాజరై పరామర్శించడంపై స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

---




# టిబి బాధితులకు ఉచిత న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

**సుబేదారి, ఫిబ్రవరి 12 (వుదయం ప్రతినిధి) :**

రెడ్ క్రాస్ సొసైటీ, సుబేదారి: హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ భవన్‌లో గురువారం రోజున హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో 30 మంది టిబి (క్షయ) వ్యాధిగ్రస్తులకు ఉచిత న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేయబడినాయి. ఈ కిట్లను రెడ్ క్రాస్ సొసైటీ పాలక వర్గ సభ్యుల చేతుల మీదుగా బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ "ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్" లో భాగంగా హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ తరపున 30 మంది టిబి బాధితులకు ఉచిత న్యూట్రిషన్ కిట్లు (పౌష్టికాహార పదార్థాలు, కోడిగుడ్లు, నిత్యావసర సరుకులు) దాతలు ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వాసవి ఫెర్టిలిటీ హాస్పిటల్: డా. రాకేష్ వాసవి రెడ్డి, వంగ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ డా. వంగ హేమంత్ రెడ్డి సహకారంతో జులై నెల నుండి ఆరు నెలల పాటు ప్రతి నెలా 30 మందికి న్యూట్రిషన్ కిట్లు పంపిణీ ఇప్పటి వరకు 6 నెలలు పూర్తి అయినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో చైర్మన్ డా. పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, టిబి బాధితులు, టిబి విభాగం సిబ్బంది మరియు రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

---

### కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ చట్టాలను

# వెంటనే రద్దు చేయాలి

- జాతీయ రహదారిపై కార్మికుల నిరసన ధర్నా రాస్తారోకో.
- ఎస్ఐ హామీతో నిరసన ధర్నా రాస్తారోకో విరమణ.






**ఖానాపురం, ఫిబ్రవరి 12 వుదయం ప్రతినిధి.**

కేంద్ర ప్రభుత్వము కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ చట్టాలను వెంటనే రద్దు పరచాలని కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలకు భద్రత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సమ్మయ్య డిమాండ్ చేశారు. జాతీయ కార్మిక సంఘం సమ్మె పిలుపులో భాగంగా మండల కేంద్రంలోని అన్ని విభాగాల కార్మికుల ఆధ్వర్యంలో ఎన్ హెచ్ 365 జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి క్రింది బస్టాండు ఆవరణలోని ధర్నా నిరసన రాస్తారోకో నిర్వహించారు. జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తున్న విషయం తెలుసుకొని స్థానిక ఎస్ఐ రఘుపతి సంఘటన స్థలానికి చేరుకొని కార్మిక సంఘల నాయకులతో మాట్లాడి జాతీయ రహదారిపై వెళ్లే ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ఉండాలని ఎస్ఐ తెలపడంతో కార్మిక సంఘాలు ధర్నా నిరసన రాస్తారోకోను విరమింప చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ వెంటనే కేంద్ర ప్రభుత్వము నాలుగు లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని, కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను అమలు చేయాలని, కార్మికుల ఎనిమిది గంటల పని విధానను షరతులు లేకుండానే అమలు చేయాలని,కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు అమలు చేయాలని, కార్మిక కుటుంబాలకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, కార్మికులకు సరియైన భద్రత కల్పించాలని,జిబి జిరామ్ జి చట్టం రద్దు చేయాలని, జాతీయ విత్తన చట్టం రద్దు చేయాలని, విద్యుత్తు సవరణ బిల్లును రద్దు చేయాలని,

కేంద్ర ప్రభుత్వం కార్మికుల ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు జిల్లా నాయకుడు కామ్రేడ్ ఈరెల్లి రామచందర్, మండల సిఐటియు అధ్యక్షుడు ఎస్కే ఉస్మాన్ పాషా, ఉపాధ్యక్షులు అందే విజయ్, ప్రధాన కార్యదర్శి గుగులోత్ బిక్షపతి, ప్రచార కార్యదర్శి బోడ వీరన్న, సిఐటియు మండల మహిళ అధ్యక్షురాలు కోడూరు వెంకటమ్మ, సభ్యులు సాంబయ్య, వీరస్వామి, సరిత, పార్వతి, ప్రసన్న, మోహన్, వీరన్న, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

---

# మండల కేంద్రంలో రెండు బస్టాండ్ సెంటర్లలో బస్సులను ఆపాలి

- నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మికి వినతిపత్రం.
- గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులు



**ఖానాపురం, ఫిబ్రవరి 12 (వుదయం ప్రతినిధి):**

ప్రయాణికుల సౌకర్యార్థం మండల కేంద్రంలోని ఏర్పాటుచేసిన రెండు బస్టాండ్ సెంటర్లలోని నర్సంపేట డిపోకు చెందిన లగ్జరీ, సూపర్ లగ్జరీ, డీలక్స్, ఎక్స్‌ప్రెస్, పల్లె వెలుగుల బస్సుల వరకు అన్ని బస్సులను రెండు స్టేజీల వద్ద ఆపి ప్రయాణికులను గమ్య స్థలానికి చేర్చవలసిందిగా గ్రామ సర్పంచ్ దాసరి రమేష్, వార్డు సభ్యులతో కలిసి నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రయాణికులను ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ గ్రామం రోడ్డుకు ఇరువైపులా పొడవుగా సుమారుగా కిలోమీటర్ పొడవు ఉండటం వల్ల ఆర్టీసీ డ్రైవర్లు కేవలం ఒకే సెంటర్లో బస్సులను ఆపడంతో ప్రయాణికులు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేస్తూ, రెండు బస్టాండ్ సెంటర్ల వద్ద బస్సులను ఆపితే ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉంటాయని ఆర్టీసీ డిపో మేనేజర్ ను గ్రామస్తులు తరపున సర్పంచ్ వార్డు సభ్యులు కోరారు. ఇట్టి విషయాలపై నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ సర్పంచ్ వార్డు సభ్యులు తెలిపిన విషయాలు సామరస్యంగా ఉన్నాయని వీటన్నిటిని పునర్ పరిశీలన చేసి ఆ రూట్ లో వెళ్లే బస్సుల డ్రైవర్లకు ఇట్టి విషయాన్ని తెలిపి రెండు బస్టాండ్ సెంటర్ల వద్ద లగ్జరీ బస్సు నుంచి పల్లె వెలుగు బస్సు వరకు ఆపే విధంగా డ్రైవర్లకు సూచనలు చేస్తానని తెలిపారు. సర్పంచ్ వార్డు సభ్యులు డిపో మేనేజర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చలిగంటి మల్లికార్జున్, గుండ్లపల్లి విజయ్, గుండ్లపల్లి మంజుల తదితరులు పాల్గొన్నారు.

---

### రిపబ్లిక్ డే పరేడ్ లో

# పాల్గొన్న విద్యార్థి రుత్విక

– సన్మానించిన వాగ్దేవి కళాశాల యాజమాన్యం



**సుబేదారి, ఫిబ్రవరి 12 (వుదయం ప్రతినిధి) :**


77వ గణతంత్ర దినోత్సవం సంబరాల్లో దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన పరేడ్ లో పాల్గొన్న హన్మకొండ వాగ్దేవి కళాశాలకు చెందిన ఎన్సిసి సీనియర్ అండర్ ఆఫీసర్ రుత్వికను వాగ్దేవి కళాశాలల ఫౌండర్ డాక్టర్ సిహెచ్ దేవేందర్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ వాహిని దేవి మరియు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శేషాచలం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ న్యూఢిల్లీలో నెల రోజుల పాటు ట్రైనింగ్ లో పాల్గొని, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఇతర సైనిక పటాలాలతో కలిపి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , భారత ప్రధాని నరేంద్ర మోడీ మరియు ఇతర విదేశీ ప్రతినిధుల సమక్షంలో పరేడ్ లో పాల్గొని తమ కళాశాల యొక్క ప్రతిష్టను ఉన్నత స్థానాలకు చేర్చడం జరిగిందని, మిగతా విద్యార్థులు కూడా రుత్వికను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి కళాశాల ప్రతిష్టను దేశ విదేశాలకు చేరవేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. హరేందర్ రెడ్డి, ఎన్సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ బి సరిత, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు,

ఎన్సీసీ క్యాడేట్లు, విద్యార్థులు పాల్గొని రుత్విక ను అభినందించారు.

---

### బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను

# జిల్లా అదనపు కలెక్టర్ కు అందజేత



**వెల్దండ ఫిబ్రవరి 12**

**(వు దయం ప్రతినిధి)**

వెల్దండ మండలం గుండాల గ్రామంలో వెలసిన దక్షిణ కాశి గా ప్రసిద్ధి చెందిన శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను గురువారం నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ అమరేందర్ గారికి మరియు పరిపాలన అధికారి చంద్రశేఖర్ గారిని దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి సన్మానించి అందజేశారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు మరియు అర్చకులు దేవాలయ కార్యనిర్వాహక అధికారి ప్రసాద్ గారు గ్రామ సర్పంచ్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

---

# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత

అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తు : సిపి గౌష్ ఆలం



**కరీంనగర్, ఫిబ్రవరి 12, (వుదయం ప్రతినిధి ):**

మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేసినట్లు నగర పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. కౌంటింగ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తును మోహరించినట్లు ఆయన పేర్కొన్నారు.కౌంటింగ్ కేంద్రం చుట్టూ మూడు స్థాయిల్లో భద్రతను ఏర్పాటు చేశాం. కేంద్రానికి 100 మీటర్ల దూరం నుండే భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసి, అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని నిషిద్ధం చేశామని సీపీ తెలిపారు.మొదటి గేట్ నుండి కేవలం పోలీసు అధికారులు, మున్సిపల్ అధికారులు మరియు విధుల్లో ఉన్న సిబ్బందికి మాత్రమే అనుమతి.రెండవ గేట్ నుండి అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు, మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ప్రవేశం కల్పించడమైనది. వీరందరూ తప్పనిసరిగా గుర్తింపు కార్డులు కలిగి ఉండాలి. ఓట్ల లెక్కింపు కేంద్రాల వైపు వచ్చే వాహనాల వల్ల ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తుగా దారి మళ్లింపు చర్యలు చేపట్టాం. జగిత్యాల–కరీంనగర్ మార్గంలో ప్రయాణించే వారు లీసుల సూచనలు పాటించాలన్నారు. కౌంటింగ్ కేంద్రానికి వచ్చే వాహనాల కోసం నిర్ణీత దూరంలో ప్రత్యేక పార్కింగ్ స్థలాలను కేటాయించడమైనది. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపితే కఠిన చర్యలు తీసుకుంటామ న్నారు. కౌంటింగ్ కేంద్రం బయట ఎటువంటి గుంపులు ఏర్పడకుండా పుషింగ్ పార్టీలను రంగంలోకి దించామని, నగరవ్యాప్తంగా నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నామని సీపీ తెలిపారు. ప్రజాస్వామ్యయుతంగా జరుగుతున్న ఈ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ సహకరించాలి. కౌంటింగ్ కేంద్రాల వద్ద సంబరాలు లేదా నిరసనల పేరిట శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు. ఎటువంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతిలేదని, అవి పూర్తిగా నిషేధమని పోలీసు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సీపీ స్పష్టంగా తేల్చిచెప్పారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

---


### ర్యాండమైజేషన్ ద్వారా

# కౌంటింగ్ సిబ్బంది కేటాయింపు

జిల్లా కలెక్టర్ బి.ఎమ్.సంతోష్

**గద్వాల ఫిబ్రవరి 12**

**(వుదయం ప్రతినిధి)**



మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కోసం రెండవ ర్యాండమైజేషన్ ద్వారా కౌంటింగ్ సిబ్బంది కేటాయింపును పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. గురువారం ఐడీఓసీ కలెక్టర్ ఛాంబర్‌లో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సిబ్బందికి రెండవ ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గద్వాల్, అలంపూర్, అయిజ, వడ్డేపల్లి మున్సిపాలిటీలలో మొత్తం 76 కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల్లో విధులు నిర్వర్తించేందుకు 76 మంది సూపర్వైజర్లు,152 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు కలిపి మొత్తం 228 మంది సిబ్బందిని రెండవ ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి టీమ్‌లో ఒక సూపర్వైజర్, ఇద్దరు అసిస్టెంట్లు ఉండే విధంగా మొత్తం 76 టీమ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ అధికారుల కేటాయింపులో పూర్తి పారదర్శకతను పాటిస్తూ ఎన్ఐసీ సాఫ్ట్‌వేర్ ద్వారా ఆన్‌లైన్‌లో ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించినట్లు వెల్లడించారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు.

---

# చట్టాలను రక్షించుకుందాం హక్కులను కాపాడుకుందాం.!

టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్

**వరంగల్, ఫిబ్రవరి 12 (వుదయం ప్రతినిధి) :**





కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నదని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల వల్ల కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు నష్టపోతున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు. జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి చౌరస్తా వరకు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ర్యాలీలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు పాల్గొని సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ కార్మిక చట్టాలను రక్షించుకుందామని, హక్కులను కాపాడుకుందామని పిలుపునిచ్చారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను టీడబ్ల్యూజేఎఫ్ వ్యతిరేకిస్తున్నదని స్పష్టం చేశారు. కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తున్న మోడీ సర్కారు తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేసేవరకు జాతీయ కార్మిక సంఘాలతో ఐక్యంగా పోరాటం కొనసాగుతుందన్నారు. రద్దయిన 29 చట్టాల్లో జర్నలిస్టులకు సంబంధించి రెండు చట్టాలు కూడా ఉన్నాయని తెలిపారు. జర్నలిస్టుల కనీస వేతనాలకు సంబంధించి గురుబక్ష్ మతీజియా వేజ్ బోర్డు సిఫారసులను కేంద్రంఅమలుచేయడం లేదని ఆరోపించారు. ఉన్న చట్టాన్ని కోడ్ లుగా మార్చి పాత్రికేయరంగాన్ని నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. కార్యక్రమం లో టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్,

జాతీయ కౌన్సిల్ సభ్యుడు అనంతుల రమేష్, జిల్లా కోశాధికారి గాయపు రాజు రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఈర్ల సురేందర్, మచ్చిక వెంకటేశ్వర్లు, నాయకులు గుర్రాల శ్రీనివాస్, బండారి బాబు తదితరులు పాల్గొన్నారు.

---

# కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీ భద్రత



– ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి / ఫిబ్రవరి 12 వుదయం జిల్లా ప్రతినిధి :**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలలో జరిగిన ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ తో కలిసి గురువారం కౌంటింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. భువనగిరి లోని దివ్య బాల స్కూల్ లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని కలెక్టర్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు.. కౌంటింగ్ హాల్స్ నిర్మాణం, టేబుళ్ల అమరిక, నిరంతర విద్యుత్ సరఫరా మరియు తాగునీటి సదుపాయాలు పక్కాగా ఉండాలని, సిసి టివి పర్యవేక్షణ, ప్రవేశ నిష్క్రమణ మార్గాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని కౌంటింగ్ ప్రక్రియను ఎన్నికల నియమావళి ప్రకారం ఎటువంటి అంతరాయం లేకుండా, పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల్లో కౌంటింగ్ ప్రక్రియ అత్యంత కీలకమైన దశ, ప్రతి అంశంలోనూ భద్రతా ప్రమాణాలు పాటిస్తూ, సమయపాలన తో పారదర్శకంగా ఓట్ల లెక్కింపు పూర్తి చేయాలి అని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, నాగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ సిబ్బంది ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కందనూలు నిరంజన్ కు అరుదైన గౌరవం

## సేవారంగంలో జాతీయ స్థాయి పురస్కారం వివిధ రంగాల్లో ఆయన సేవలకు గాను మహాత్మా గాంధీ నేషనల్ అవార్డు

**నాగర్ కర్నూల్, వుదయం**

వివిధ రంగాలలో స్వచ్ఛందంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వ్యక్తులకు తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో మహాత్మా గాంధీ నేషనల్ అవార్డు తో సత్కరించారు వికలాంగులకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన కందనూలు నిరంజన్ కు మహాత్మా గాంధీ నేషనల్ అవార్డు తో ప్రముఖ గాయకుడు నల్లగొండ



గద్దర్, ప్రముఖ సినీ నటులు శ్రీనివాస్ చేతుల మీదుగా మహాత్మా గాంధీ నేషనల్ అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా కందనూలు నిరంజన్ మాట్లాడుతూ తనకు ఈ అవార్డు దక్కడం గర్వంగా ఉందని తన ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు రావడంతో ఆనందంగా ఉంది అని భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవ కార్యక్రమాలను విస్తృతంగా కొనసాగిస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్విఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మున్నా రాష్ట్ర అధ్యక్షులు నయీమ్ కాంగ్రెస్ నాయకురాలు వీరబోయిన రజిత మన ఫౌండేషన్ అధినేత ఎస్ కావేరి మరియు ప్రముఖ సినీ నటులు వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపుకు 480 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు

**మహబూబ్ నగర్, వుదయం:**



మహబూబ్ నగర్ కార్పొరేషన్, భూత్పూర్ మరియు దేవరకద్ర మున్సిపాలిటీలకు సంబంధించిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ శుక్రవారం పాల మూరు యూనివర్సిటీ, బండమీదిపల్లి వద్ద నిర్వహించబడనున్న సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ గారు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా 480 మంది పోలీసు సిబ్బందితో మూడంచెల భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. లెక్కింపు కేంద్రం పరిసర ప్రాంతాల్లో 163 BNSS ప్రకారం నిషేధాజ్ఞలు (సెక్షన్ 144 అమలు) శుక్రవారం ఉదయం 6.00 గంటల నుండి శనివారం ఉదయం 6.00 గంటల వరకు అమల్లో ఉంటాయని తెలిపారు.లెక్కింపు కేంద్రానికి హాజరయ్యే అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లు జిల్లా ఎన్నికల అధికారి జారీ చేసిన గుర్తింపు కార్డులు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. అగ్గిపెట్టెలు, లైటర్లు, ఇంక్ బాటిల్స్, పేలుడు పదార్థాలు లేదా భద్రతకు ముప్పు కలిగించే ఏవైనా వస్తువులు లెక్కింపు కేంద్రంలోకి తీసుకురావడం పూర్తిగా నిషేధమని పేర్కొన్నారు. తనిఖీలు నిర్వహించే భద్రతా సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఫలితాల అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు, బైక్ ర్యాలీలు, డీజేలు, టపాకాయలు కాల్చడం వంటి కార్యక్రమాలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని గెలిచిన మరియు ఓడిన అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపిస్తామని హెచ్చరించారు.లెక్కింపు కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు, క్యూఆర్‌టీల, డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీములు, స్ట్రైకింగ్ ఫోర్సులు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.మహబూబ్‌నగర్ టౌన్, భూత్పూర్ మరియు దేవరకద్ర ప్రాంతాల్లో ఫలితాల అనంతరం గెలుపు–ఓటమి నేపథ్యాలలో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా ముఖ్యమైన ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన పహారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా గురువారం పాలమూరు యూనివర్సిటీ వద్ద ఓట్ల లెక్కింపుకు నియమించబడిన పోలీసు అధికారులు మరియు సిబ్బందికి జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ గారు బందోబస్తు సూచనలు ఇచ్చి అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.ప్రజలందరూ శాంతి, సామరస్య వాతావరణాన్ని కాపాడుతూ ఎన్నికల ఫలితాలను పరస్పర గౌరవంతో స్వీకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో అదనపు ఎస్పీ NB రత్నం, AR అదనపు ఎస్పీ సురేష్ కుమార్, DSP వెంకటేశ్వర్లు, ఎలక్షన్ సెల్ DSP గిరి బాబు, DCRB DSP రమణా రెడ్డి, రూరల్ సీఐ గాంధీ నాయక్ ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సలాం భాయ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు..

## టిపిసిసి కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు

**జయశంకర్ భూపాలపల్లి వుదయం:**

సలాం భాయ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని టిపిసిసి కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు అన్నారు, ఇటీవల కాలంలో అనారోగ్యంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సలాం భాయ్ మృతి చెందడంతో వారి కుటుంబాన్ని గురువారం టిపిసిసి కార్యదర్శి శ్రీను బాబు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సలాం భాయ్ కాంగ్రెస్ పార్టీకి దశాబ్దాల కాలంగా విలువలతో కూడిన సేవలందించారని



ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి పార్టీకి తీరని లోటు అని తెలిపారు. సలాం భాయ్ మృతి చెందిన సమయంలో తను అందుబాటులో లేక రాలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ తోపాటు వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ కోట రాజబాబు, మహాదేవపూర్ సర్పంచ్ హసీనాబానో అక్బర్ ఖాన్, మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు అస్రార్ ఖురేషి, వార్డ్ మెంబర్ పడాల రాజమౌళి, తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలి..

## కార్మిక సంఘ నాయకులు

**చెన్నరావుపేట్, వుదయం**

చెన్నారావుపేట మండల కేంద్రంలో దేశవ్యాప్త సమ్మె రైతు, వ్యవసాయ కార్మిక, కార్మిక సంఘాల పిలుపులో రైతు, కార్మిక సంఘాల నాయకులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, అనంతరం కార్మిక సంఘాల కోఆర్డినేటర్ పరికి మధుకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సివిల్ సప్లై అమాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మునేశ్వర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నవ్వీండ్ల స్వామి, మహిళా కూలీల జిల్లా కన్వీనర్ మొగులోజు శారద మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి కార్మికుల పట్ల కపట ప్రేమ నటిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని వారు అన్నారు, పోరాడి సాధించుకున్న అనేక లేబర్ కోడ్ చట్టాలను, నాలుగు లేబర్ చట్టాలుగా వ్యవహరిస్తుందని వారు





అన్నారు, తక్షణమే నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని, పోరాడి సాధించుకున్న 44 చట్టాలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు, వ్యవసాయ రంగంలో నూతన ఆర్థిక విధానాలు తీసుకొచ్చి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తుందని వారు అన్నారు, నూతనంగా విత్తన, విద్యుత్, మార్కెట్ చట్టాలను ఉపసంహరించుకోవాలని వారి డిమాండ్ చేశారు, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పద్ధతి మార్చుకపోతే ఐక్య కార్యాచరణతో ప్రభుత్వానికి గద్దదీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పత్తి అనంతరెడ్డి, సిపిఎం నాయకులు మొగిలి జనార్ధన్ రెడ్డి, అంగన్వాడి యూనియన్ నాయకులు అల్వాల కళ్యాణి, ఘర్నాపల్లి రాజు, మార్గం రాజ్కుమార్, కోరే కార్తిక్, హనుమాన్ల ఉపేందర్, బాపట్ల వీరేశం, పులి రవీందర్, సరోజన, పిట్టల సుధాకర్, నూకల లక్ష్మి, విజయ, రాధిక, పూలమ్మ, గ్రామపంచాయతీ, భవన నిర్మాణ, హమాలి సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాలకుర్తి దేవాలయం బ్రహ్మోత్సవాలకు సీపీ ఆహ్వానం

**పాలకుర్తి, వుదయం:**



శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ పాలకుర్తి సోమేశ్వర శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో నిర్వహించబడే శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఆలయ ప్రధాన అర్చకుడు దేవగిరి వెంకట రాజేశ్వర శర్మ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కు గురువారం సిపి క్యాంపు కార్యాలయంలో ఆహ్వాన పత్రికతో పాటు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టతతో పాటు, బ్రహ్మోత్సవాలు సమయంలో జరిగే కార్యక్రమాలను ప్రధాన పూజారి సిపికి వివరించారు.

# లేబర్ కోడ్ కు వ్యతిరేకంగా 'కార్మిక గర్జన'..

## భూపాలపల్లిలో స్తంభించిన బొగ్గు గనులు!

**భూపాలపల్లి, వుదయం**

కేంద్ర ప్రభుత్వం మొండిగా అమలు చేయాలని చూస్తున్న నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కార్మిక లోకం భగ్గుమంది. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా భూపాలపల్లి కెటిపి 8 ఇంక్లైన్ వద్ద ఐఎన్టియుసి, ఏఐటియూసి, ఏఐఎఫ్టియు సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు కదం తొక్కారు. గురువారం ఉదయం నుంచే కార్మికులు విధులను బహిష్కరించి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ నినాదాలతో హోరెత్తించారు.కార్పొరేట్ సేవలో కేంద్రం..కార్మికుల నోట్లో మట్టి! ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ... దశాబ్దాల పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, యాజమాన్యాలకు కొమ్ముకాసేలా 4 కోడ్ లుగా మార్చడం దుర్మార్గమని



ధ్వజమెత్తారు. "ఈ చట్టాలు అమలైతే కార్మికులకు పని గంటల గ్యారంటీ ఉండదని, కనీస వేతనాలు అడిగే హక్కు కూడా కోల్పోతామని" వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం తన పద్ధతి మార్చుకోకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు .కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాల నీ, కార్మికుల సామాజిక భద్రతను కేంద్రం గాలికొదిలేసిందనీ, అన్నారు .రాజకీయాలకు అతీతంగా సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చి సమ్మెను సక్సెస్ చేశాయనీ, హక్కులను కాపాడుకునే వరకు విశ్రమించమనే నినాదంతో భూపాలపల్లి గని ప్రాంతం మారుమోగింది.ఈ పోరాటంలో కార్మిక నాయకులు చంద్రగిరి శంకర్,సంగంశీను, గుడుగుల శంకర్, పులి కృష్ణ,గాజర్ల హరికృష్ణ, కృష్ణారెడ్డి, ఈగ శీను, లింగయ్య, రాము, భోగి రాజయ్య, వినోద్ వందలాది మంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొని విజయవంతం చేశారు.

## పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించిన సర్పంచ్



**గద్వాల, వుదయం**

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం నేతువానిపల్లి గ్రామంలో నేడు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన అనంతరం సర్పంచ్ పద్మా వెంకటేష్ నాయక్ లు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారం, వారంలో గుడ్లు తప్పనిసరి అందియాలని అన్నారు. అలాగే విద్యార్థిని విద్యార్థులతో కూర్చొని సర్పంచు పద్మ వెంకటేష్ నాయకులు భోజనం చేశారు. పాఠశాల ఆవరణలో రోజువారీగా క్లీన్ అండ్ గ్రీన్ ఉండాలన్నారు. పాఠశాలకు సంబంధించిన యోగక్షేమాలు ప్రధానోపాధ్యాయురాలు సత్యమ్మను అడిగి తెలుసుకున్నారు.

## విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలి



**జయశంకర్ భూపాలపల్లి, వుదయం:**

విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలి అని టిపిసిసి కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు అన్నారు గురువారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ స్కూల్‌లో నిర్వహించిన అన్నువల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టు భావనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడల్లో చురుకుగా పాల్గొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, సర్పంచ్ హసీనా బానో, అక్బర్ ఖాన్, ఉపసర్పంచ్ శ్రీజ సంతోష్, పాఠశాల కరెస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్ రాష్ట్రాధికార ప్రతినిధి ఎర్రవెల్లి విలాస్ రావుతో పాటు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శించిన నాయకులు



**జయశంకర్ భూపాలపల్లి, వుదయం:**

బాధిత కుటుంబానికి మహాదేవపూర్ సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్, ఉపసర్పంచ్ శ్రీజ సంతోష్ లు గురువారం పరామర్శించారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందిన పోత మధుకర్ ప్రథమ సంవత్సరికం సందర్భంగా స్థానిక సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్, ఉపసర్పంచ్ శ్రీజ సంతోష్ పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మృతుడి కుటుంబ సభ్యులను కలిసి వారి దుఃఖంలో భాగస్వాములయ్యారు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## సత్తయ్య భౌతిక కాయానికి పూలమాల వేసిన మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి

**రాయపర్తి వుదయం:**

మండలం, బురహాన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఖమ్మంపాటి సోమ్మయ్యతండ్రి ఖమ్మంపాటి సత్తయ్య అనారోగ్యంతో మరణించగా వారి భౌతిక కాయానికి పాలకుర్తి శాసన సభ్యురాలు మామి డాల యశస్వినిరెడ్డి రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు అనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలోవర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణా రేడ్డి,మహబూబ్నగర్ గ్రామ సర్పంచ్ పెండ్లి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఉమామహేశ్వర దేవాలయం మహాశివరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**సంగారెడ్డి జిల్లా, వుదయం:**



పటాన్చెరులోని ప్రసిద్ధ శ్రీ ఉమామహేశ్వర దేవాలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాశివరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను స్థానిక శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, మహాశివరాత్రి పర్వదినం భక్తులకు ఆధ్యాత్మిక శక్తిని, శాంతిని ప్రసాదించే పవిత్ర దినమని తెలిపారు. శివభక్తులు అధిక సంఖ్యలో ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆకుల శంకరప్ప, అవంచ సుధాకర్, రాజు, రాజశేఖర్, సోమశేఖర్, జగన్, ప్రశాంత్ గార్లతో పాటు ఉమామహేశ్వర దేవాలయ కమిటీ సభ్యులు, వీరశైవ లింగాయత్ సమాజం సభ్యులు పాల్గొన్నారు.మహాశివరాత్రి ఉత్సవాల కార్యక్రమ వివరాలు ఉత్సవాలలో భాగంగా ఫిబ్రవరి 15, 2026 (ఆదివారం) – మహాశివరాత్రి పర్వదినం– ఉదయం 4:00 గంటలకు స్వామివారికి రుద్రాభిషేకం– ఉదయం 5:00 నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు ప్రత్యేక అభిషేకాలు– అనంతరం స్వామివారి అలంకార దర్శనం– సాయంత్రం 4:00 నుండి రాత్రి 10:00 గంటల వరకు ప్రత్యేక జలాభిషేకాలు– రాత్రి 10:00 నుండి 12:00 గంటల వరకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేక ం– రాత్రి 12:00 నుండి 2:00 గంటల వరకు లింగోద ్భవ పూజలు అనంతరం ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు జ రుప బ డును. ఫిబ్రవరి 16, 2026 (సోమవారం) రోజున– ఉదయం 9:30 గంటలకు శ్రీ పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవంతదనంతరం శ్రీమతి & శ్రీ ఆకుల పుష్పలత – శంకరప్ప దంపతులచే మహా అన్న ప్రసాద వితరణ కార్య క్రమం జరుపబడును.ఈ మహాశివరాత్రి ఉత్సవాలలో సమస్త శివభక్తులు పాల్గొని శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి అనుగ్రహాన్ని పొందాలని దేవాలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# సాఫ్ట్బాల్ జాతీయ క్రీడాకారుడికి అభినందన

**ధర్మసాగర్, వుదయం**



ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి "దేవర కార్తీక్" ఫిబ్రవరి మొదటి వారంలో బిలాస్పూర్, ఛత్తీస్గఢ్లో జరిగిన జాతీయ సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ పోటీ లలో తెలంగాణ రాష్ట్రజట్టులో పాల్గొని విశేష క్రీడా ప్రతిభ కనబరిచినందున పాఠశాలలో అభినందన సమావేశాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని "ఎఫ్ బి హెచ్ హెచ్ ఎస్ ఎన్జీవో సంస్థ" తరపున చంద్రశేఖర్ తో కూడిన ప్రతినిధి బృందం" మనీష్ గోరె" అందించిన ఆర్థిక సహాయాన్ని అలాగే పాఠశాల విద్యార్థి ఉపాధ్యాయ బృందం కార్తీక్ ని అభినందించారు. అతడికి క్రీడా గురువుగా పాఠశాల స్థాయి నుండి జాతీయస్థాయికి ఎదిగేలా మార్గదర్శకత్వం వహించిన వ్యాయామ ఉపాధ్యాయురాలు ప్రసన్న ను ఉపాధ్యాయ విద్యార్థి బృందం ఘనంగా సన్మానించారు.

# ఒత్తిడిని దూరం చేసేలా టెలి మానస్ సేవలు..

## సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్

**పరకాల, వుదయం:**



తెలంగాణ స్టేట్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాల పరకాల లో డాక్టర్. ప్రహసిత్ సైకియాట్రిస్ట్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు భయపడుతూ చదివితే చదివిన విషయాలను మరిచిపోయే ప్రమాదము ఉంది. పరీక్షలు అనగానే ఎలాంటి ఒత్తిడిలకు గురికాకుండా పరీక్షలకు ఒక మూడు నెలల ముందట ఒక ప్రణాళిక తయారు చేసుకొని చదవాలని అన్నారు. అలాగే పరీక్షల సమయంలో విద్యార్థుల తల్లి దండ్రులు పిల్లల యొక్క మానసిక పరిస్థితి ఎలా ఉందో గమనించగలరు అన్నారు. పాఠశాలలో విద్యార్థుల మానసిక పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలి అని అన్నారు. అలాగే ఆత్మహత్య ఆలోచనలు కలిగి నప్పుడు వెంటనే కళాశాల ప్రిన్సిపాల్ లేదా వైద్యాధికారిణి సంప్రదించగలరు అని అన్నారు. ఒకవేళ ఏదైనా సమస్య అనిపిస్తే 14416 టెలి మానస్ కి కాల్ చేసి మీ యొక్క సమస్యలను పరిష్కరించు కోవచ్చు అన్నారు. అలాగే విద్యార్థులు మత్తు పదార్థాలు అయినటువంటి గంజాయి, డ్రగ్స్, కోకాయిన్, బీడీ,సిగరెట్, పాన్ మసాలాలకి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణకుమారి మాట్లాడుతూ సమస్య వచ్చినప్పుడు భయపడుతూ ఉండకుండా నేరుగా వచ్చి కలిసి మీ సమస్య పరిష్కారం కోసం మేము సహాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్, హెల్త్ సూపర్వైజర్. ప్రశాంతి,సోషల్ వర్కర్ నరేష్, ఏఎన్ఎం, వెంకటలక్ష్మి , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిధుల వినియోగం నిబంధనల ప్రకారం జరగాలి..జాయింట్ డైరెక్టర్ వి.నాగరాజు

**జయశంకర్ భూపాలపల్లి, వుదయం:**



ప్రభుత్వ నిధుల వినియోగం పారదర్శకంగా, నిబంధనల ప్రకారం జరగాలని జాయింట్ డైరెక్టర్ వి.నాగరాజు సూచించారు. భూపాలపల్లి ఐడివోసి లోని జిల్లా కోశాధికారి కార్యాలయాన్ని డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ జాయింట్ డైరెక్టర్ గురువారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కార్యాలయంలో జరుగుతున్న బిల్లుల ఆన్‌లైన్ ప్రాసెసింగ్ విధానం, పెండింగ్ బిల్లుల స్థితి, జీతభత్యాల చెల్లింపులు, పెన్షన్ కేసుల పరిష్కారం వంటి అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిధుల వినియోగం పారదర్శకంగా, నిబంధనల ప్రకారం జరగాలని సూచించారు. బిల్లుల ఆన్‌లైన్ నమోదు మరియు క్లియరెన్స్ ప్రక్రియలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు మరియు పింఛనుదారులకు ఇబ్బందులు కలగకుండా సమయానికి ఆన్లైన్ చేయాలని ఆదేశించారు.అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు, రీయింబర్స్‌మెంట్ క్లెయిమ్‌లు తదితర అంశాలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. కార్యాలయంలో రికార్డుల నిర్వహణ, ఈ–ఆఫీస్ అమలు, డిజిటల్ విధానాల వినియోగం గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించిన డైరెక్టర్, విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ ప్రజలకు సత్వర సేవలు అందించాలని తెలిపారు. పని తీరులో పారదర్శకత, బాధ్యతాయుత వైఖరి అవసరమని ఆయన స్పష్టం చేశారు.ఈ తనిఖీలో జిల్లా కోశాధికారి జ్యోతి, సహాయ కోశాధికారి అజహర్ షరీఫ్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నల్ల చట్టాలు రద్దు చేయాలంటూ కదం తొక్కిన కార్మికులు

**రాయపర్తి, వుదయం:**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు కార్మికులు రాయపర్తి మండల కేంద్రంలో గురువారం చేపట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతమైంది. సమ్మె విజయవంతానికి సమస్త కార్మిక లోకం కదిలింది. కార్మికుల గొంతుకలు ఒక్కటై నినాదాలతో హోరెత్తించారు. ఐకమత్యంతో సమ్మెను జయప్రదం చేయడం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరికను పంపారు. అంబేద్కర్ సెంటర్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, రైతుఆధ్వర్యంలో కార్మికులు భారీర్యాలీ చేపట్టారు. ర్యాలీకి ముఖ్య అతిథులుగా హాజరైన సిఐటియు వరంగల్ జిల్లా కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ గూడెల్లి ఉప్పలయ్య మాట్లాడుతూకార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్కీమ్‌వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వరంగ సంస్థలు పరిరక్షించాలని డిమాండ్ చేశారు. కార్మికుల పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపాలని, ప్రజాధనంతో నిర్మించుకున్న , రైల్వేలు, బ్యాంకులు, ఎల్ఐసి, రక్షణ రంగం, గనులు, ప్రకృతి వనరులను కార్పొరేట్లకు అప్పనంగా అప్పగిస్తే సహించేది లేదన్నారు. కార్మికులకు కనీస వేతనం ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ కృష్ణవేణి,యాకుబీ, విజయరాణి, చంద్రకళ,కవిత, లక్ష్మి , రమాదేవి, బిక్షపతి, రాజు, రమేష్, రవి,సువర్ణ, ఆశా కార్యకర్తలు భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో ప్రాజెక్టులకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

## కడప జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారికి (ఏ.ఓ) వినతిపత్రం అందజేత




**కడప, ఫిబ్రవరి 12, (వుదయం జిల్లా బ్యూరో)** వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు బి. నారాయణ దశాబ్దాలుగా అభివృద్ధిలో వెనుకబడిన ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ అసమానతలను తొలగించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా కడప జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారికి (ఏ.ఓ) వినతిపత్రం సమర్పించి, రాష్ట్ర బడ్జెట్ సమావేశంలో ప్రాజెక్ట్ లకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు కేటాయించాలని కోరారు. సాగునీటి ప్రాజెక్టులు, తాగునీటి పథకాలు, గ్రామీణ రహదారులు, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, పరిశ్రమల స్థాపన వంటి రంగాలకు అత్యవసరంగా నిధులు అవసరమని వివరించారు. ప్రాంతీయ అసమానతలు పెరుగుతున్నాయని, వెనుకబడిన ప్రాంతాల యువతకు ఉపాధి అవకాశాలు లేక వలసలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు సాగునీటి సౌకర్యాల కోసం ఎదురుచూస్తున్నారని, విద్యార్థులు సరైన విద్యా వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

**వెనుకబడిన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి**

ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే అభివృద్ధి ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని రాష్ట్ర బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించకపోతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. వెనుకబడిన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రజాసంఘాలు, రైతు సంఘాలు, యువజన సంఘాలతో కలిసి పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు.వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తుందని వెల్లడించారు. ప్రాంతీయ సమతుల అభివృద్ధి సాధించడం ద్వారానే రాష్ట్రం మొత్తం పురోగమిస్తుందని, అందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో బి ఎస్ పి జిల్లా అధ్యక్షులు గుర్రప్ప, వి ఏ వి నాయకులు ఆంజనేయులు, దాదా పీర్, ప్రకాష్, విద్యార్థి జయ వర్ధన్ సుబ్బారాయుడు, శంకర్, రాజంద్ర, నాగేంద్ర, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ కె. హైమావతి



**సిద్దిపేట, ఫిబ్రవరి 12 (వుదయం ప్రతినిధి)** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో అన్ని మండలాల విద్యాశాఖ అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. రాబోయే పదవ తరగతి ఫలితాల్లో జిల్లా 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రత్యేక తరగతులు, స్టడీ అవర్లలో విద్యార్థులకు సబ్జెక్టులపై అవగాహన కల్పించాలని, చదువులో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరం సాధించే ఫలితాల ఆధారంగానే వచ్చే ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరుగుతాయని, ఇందుకోసం ప్రతి మండలంలో ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు. ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజన మెనూను తప్పని సరిగా పాటించాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా రుచికరమైన భోజనం అందించాలని స్పష్టం చేశారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో సైతం కొలత ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ ప్రక్రియను వేగవంతం చేయాలని, విద్యార్థులకు అవసరమైన కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలను తక్షణమే జారీ చేయాలని తహసిల్దార్లను ఆదేశించారు. సర్టిఫికేట్ల జారీలో మీ-సేవ కేంద్రాలు అదనపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఈ.డి.ఎం ఆనంద్‌కు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.




# రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభం

## పాలిటెక్నిక్ కళాశాల కృషిని ప్రశంసించిన వీసీ రాజశేఖర్ బెల్లంకొండ

**కడప, ఫిబ్రవరి 12, (వుదయం జిల్లా బ్యూరో)** సైన్స్ ఇంజినీరింగ్, టెక్నాలజీ ద్వారా స్థిరమైన అభివృద్ధి–వికసిత్ భారత్ దృక్కోణం అనే అంశంపై మానూ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ రాజశేఖర్ బెల్లంకొండ పాల్గొని సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో శాస్త్ర, ఇంజినీరింగ్, సాంకేతిక రంగాల పాత్ర అత్యంత కీలకమని, పాలిటెక్నిక్ కళాశాల స్థాయిలో జాతీయ స్థాయి సదస్సు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు పరిశోధన, ఆవిష్కరణలు, నూతన సాంకేతికతలపై దృష్టి సారించి వికసిత్ భారత్ లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. అనంతరంగౌరవ అతిథిగా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ ఇండియా కడప కార్యదర్శి ఎం. వెంకటేశు పాల్గొని ప్రసంగిస్తూ సాంకేతిక విద్య ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించడం ద్వారా స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రత్యేక అతిథులుగా కెఎల్‌ఎమ్ ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎం.వి. రత్నమ్మ, ఏఐటీఎస్ రాజంపేట ప్రొఫెసర్ హేమకేశవు, కళాశాల ప్రిన్సిపాల్ కన్వీనర్ డా. అబ్దుల్ ముక్సిత్ ఖాన్ పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ సదస్సు సమన్వయకర్తగా డా. హకీముద్దీన్ అహ్మద్ వ్యవహరించి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. దేశ వ్యాప్తంగా వివిధ విద్యాసంస్థల నుండి అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొని తమ పరిశోధనా పత్రాలను సమర్పించారు. సదస్సు ప్రారంభ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ రాజశేఖర్ బెల్లంకొండ పాలిటెక్నిక్ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, నిర్వాహకులను అభినందిస్తూ, పాలిటెక్నిక్ స్థాయిలో జాతీయ సదస్సు నిర్వహించడం గర్వకారణమని ప్రశంసించారు.




## జిల్లా స్థాయిలో చాడ పాఠశాల విద్యార్థుల జయకేతనం

### క్విజ్ పోటీల్లో రెండో బహుమతి

**యాదాద్రి భువనగిరి / ఫిబ్రవరి 12 వుదయం జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి పీఎం శ్రీ, క్విజ్ మరియు స్పెల్ బీ పోటీలలో మోటకొండూరు మండలం చాడ పీఎం శ్రీ ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులు సుదగాని సంజన, పాము సన్విక, సొప్పరి తేజస్వి లు అద్భుత ప్రతిభ కనబరిచారు. జిల్లా వ్యాప్తంగా అనేక పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో చాడ పాఠశాల విద్యార్థులు తమ మేధస్సుతో ద్వితీయ బహుమతిని సాధించి జిల్లా స్థాయిలో మండల కీర్తిని చాటారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను, ఇంగ్లీష్ భాషా ప్రావీణ్యాన్ని పెంపొందించేందుకు నిర్వహించిన ఈ పోటీల్లో చాడ విద్యార్థులు అత్యంత కఠినమైన ప్రశ్నలకు మరియు స్పెల్లింగ్ లకు సరైన సమాధానాలు ఇచ్చి వారి ప్రతిభను చూపారు. జిల్లా విద్యాశాఖ అధికారులు చాడ పీఎం శ్రీ ఎంపీపీఎస్ పాఠశాలకు బహుమతులు అందజేసి అభినందించారు. జిల్లా స్థాయిలో సత్తా చాటిన విద్యార్థులు సుదగాని సంజన, పాము సన్విక, సొప్పరి తేజస్వి లను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణవేణి, ఉపాధ్యాయురాలు ప్రమోదిని, ఉపాధ్యాయులు లింగయ్య ను చాడ గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని చెప్పడానికి ఈ విద్యార్థుల విజయమే నిదర్శనమని గ్రామ పెద్దలు కొనియాడారు.



# గజ్వేల్ లో "సంచార జాతులు– సమగ్ర సర్వే" పుస్తకావిష్కరణ

- బ్రిటిష్ కాలం నాటి చట్టాలే సంచార జాతుల పతనానికి కారణం
- డా. ఆకుల నరేశ్ బాబు

**గజ్వేల్, ఫిబ్రవరి 12 (వుదయం ప్రతినిధి)** సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో రూపొందించిన "సంచార జాతులు– సమగ్ర సర్వే" పుస్తకావిష్కరణ కార్యక్రమం గజ్వేల్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సామాజిక సమరసత వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆకుల నరేశ్ బాబు పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు మొఘల్, బ్రిటిష్ సామ్రాజ్యవాదుల దోపిడీకి వ్యతిరేకంగా సంచార జాతుల వారు సైనికులుగా, గూఢాచారులుగా అమోఘమైన పోరాటం చేశారని కొనియాడారు. మన సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణలో వారి కళారీతులు అద్వితీయమైనవని పేర్కొన్నారు. 1871లో బ్రిటిష్ పాలకులు తీసుకొచ్చిన 'క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్' (నేరస్థ తెగల చట్టం) కారణంగా ఈ జాతుల జీవన స్థితిగతులు దిగజారిపోయాయని, నేటికీ వారు దుర్భర స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 50 మంది సామాజిక కార్యకర్తలు బృందాలుగా ఏర్పడి తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 33 సంచార జాతులకు చెందిన 1450 కుటుంబాలను (సుమారు 7,000 మందిని) ప్రత్యక్షంగా కలిసి ఈ నివేదికను రూపొందించినట్లు తెలిపారు. సంచార జాతుల సంప్రదాయ కళలను ప్రోత్సహించి, వారి ఆచారాలను గౌరవించాలి. ప్రత్యేక పాఠశాలలు నెలకొల్పి నాణ్యమైన విద్యను అందించాలి. కులం సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను సరళీకృతం చేయాలి.స్వయం ఉపాధి పథకాలు, భూమి లేని వారికి భూమి మరియు పక్కా ఇళ్లు మంజూరు చేయాలి. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక సభ్యులు డా. మల్లయ్య, డా. శివకుమార్, డా. సురేశ్ రెడ్డి, డా. అశ్విన్ కుమార్, డా. నాగేందర్, డా. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి ఉత్సవముల ఏర్పాట్లు



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 12, (వుదయం జిల్లా బ్యూరో)** శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానము ప్రొద్దుటూరు మన అగస్త్యేశ్వర ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవముల సందర్భంగా ప్రొద్దుటూరు డివిజన్ ఏ.ఎస్.పి. యు.విభు కృష్ణ మరియు ప్రొద్దుటూరు మున్సిపల్ కమీషనరు చింత రవి చంద్రా రెడ్డి వారు ఆలయ కార్యనిర్వహణాధికారి మరియు చైర్మన్ పాలకమండలి సభ్యులు ఆలయ మర్యాదలతో ఆహ్వాన పలికి శివరాత్రి ఉత్సవముల ఏర్పాట్ల వివరములను తెలియచేశారు ప్రొద్దుటూరు డివిజన్ ఏ.ఎస్.పి. యు.విభు కృష్ణ ఉత్సవముల యొక్క భద్రత మరియు భక్తులకు ఎటువంటి అసౌకర్యములు లేకుండా ఉండుట గురించి మరియు మున్సిపల్ కమీషనరు చింత రవి చంద్రా రెడ్డి వారు శానిటేషన్ గురించి శుభ్రత గురించి ఎటువంటి సమస్యలకు తావు లేకుండా ప్రోటోకాల్ ప్రకారం చూసుకొను విషయములను తెలియచేశారు. అలాగే శివరాత్రి ఉత్సవముల గురించి అభివృద్ధి గురించి పాలకమండలి సభ్యుల సమావేశం నిర్వహించారు. ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవములు దేవస్థానం మరియు పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో జరుగుచున్నవి స్వామివారి సేవలో ఆలయ కార్యనిర్వహణాధి కారి కే.వి రమణ ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి మరియు పాలక మండలి సభ్యులు తెలియజేశారు.



## వనజాతర కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

### మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

**(వుదయం ప్రతినిధి)పాపన్నపేట :12** మహా శివరాత్రి సందర్భంగా మెదక్ జిల్లా ఏడుపాయలలో ఫిబ్రవరి 15 నుండి 17 వరకు జరిగే వనజాతర ఏర్పాట్లను మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ గురువారం పరిశీలించారు. ఆలయం ముందు నది పాయలో శివుడిని ఏర్పాటు చేసే ప్రాంతం,లడ్డు పులిహోర ప్రసాద విక్రయ కేంద్రాలను తనిఖీ చేశారు. సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఆలయ ఈఓ వీరేశం,సిబ్బంది సూర్య శ్రీనివాస్ ఉన్నారు.

# ఐటీడీఏ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలి

## సామాజికవేత్త మాలకొండ రెడ్డి



**కావలి, ఫిబ్రవరి 12 , వుదయం న్యూస్ :** జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో సమీకృతగిరిజనాభివృద్ధి సంస్థ (యానాదుల ) ప్రాజెక్టుకు భారీగా నిధులు కేటాయించాలి గిరిజనులను అన్ని విధాల అభివృద్ధి చేయాలని జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో ఉన్న ఐటీడీఏ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం నిధులు అందుతున్నాయని ఆ ప్రాజెక్టులకు యువ ఐఏఎస్ అధికారులను నియమిస్తున్నారని తెలిపినారు. కానీ నెల్లూరు జిల్లాలో ఉన్న ఐటీడీఏ ప్రాజెక్టు యువ ఐఏఎస్ అధికారిని నియమించాలు తరతరాల నుంచి అభివృద్ధికి ముఖ్యంగా గిరిజన కాలనీలను సందర్శించి గిరిజనులను ప్రభుత్వ పథకాలు పై అవగాహన కల్పించి ఆ కాలనీలకు మౌలు సదుపాయాలు కేటాయించాలని కోరినారు గిరిజన విద్యార్థులు ఎక్కువగా మిగిలి పోతున్నారని ఆవేద వ్యక్తం చేస్తున్నారు కావున చిన్నారులను గిరిజన గురుకుల పాఠశాలలకు పోయే విధంగా వారి కుటుంబాలను చైతన్య పరచాలని ప్రాజెక్టు అధికారులను కోరినారు జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నెల్లూరు ఐటీడీఏ ప్రాజెక్టు ప్రకాశం కడప చిత్తూర్ నెల్లూరు జిల్లాలకు చెందినది కావున భారీగా నిధులు బడ్జెట్లో కేటాయించి వారు అభ్యున్నతికి యువ ఐఏఎస్ అధికారిని పిఓగా నియమించి గిరిజనులను అభివృద్ధికి కృషిచేసి కోరినారునిరుపేదలుగా జీవిస్తున్న గిరిజనులను అన్ని విధాల అభివృద్ధి చేయాలని కోరినారు.

# దళిత యువకుల హత్యపై విచారణ చేయడంలో పోలీస్ ఉన్నతాధికారుల నిర్లక్ష్యమేంటీ?

## బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సగిలి గుర్రప్ప



**కడప, ఫిబ్రవరి 12, (వుదయం జిల్లా బ్యూరో)** ఈనెల 5వ తేదీన ఇద్దరి యువకులు చనిపోతే కేసును చేదించడంలో పోలీసుల నిర్లక్ష్యం ఏమిటని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సగిలి గుర్రప్ప అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముక్కు పచ్చలారని ఇద్దరు మాదిగ కులానికి చెందిన యువకులు మృతిచెందితే పాలకవర్గం గానీ ప్రతిపక్ష పార్టీ గాని ఆ కుటుంబాన్ని సందర్శించిన పాపన పోలేదు. మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ సొంత మండలంలో ఇద్దరు దళిత యువకులు చనిపోతే ఎమ్మెల్యే కనీసం స్పందించడం లేదు ఇద్దరు దళిత యువకులు చనిపోతే ఇరు పార్టీలు పట్టించుకోకుండా పోవడంలో ఆంతర్యం ఏమిటి యువకులు చనిపోయి ఐదు రోజులవుతున్న ఇంత వరకు న్యాయ నిర్ధాపన తేల్చాల్సిన పోలీసులు ఉన్నతాధికారుల అలసత్వంలో ఆంతర్యం ఏమిటి? రెండు రోజుల్లో యువకుల మృతిపై సమగ్ర సమాచారం తెలపకపోతే బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీల దళిత ప్రజాసంఘాలను కలుపుకొని ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడతాం.బ్రహ్మంగారి మఠం మండలంలో అత్యధిక ఓటర్లు అత్యధిక జనాభా కలిగినా కులంపై అంత వివక్షెందుకు అని ప్రశ్నించారు.



# కార్మికుల హక్కుల పరిరక్షణ కోసమే దేశవ్యాప్త సమ్మె

**చండూరు, ఫిబ్రవరి 12( వుదయం విలేఖరి):** చండూరు మండల కేంద్రంలో కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు జెర్రిపోతుల ధనంజయ మాట్లాడుతూ, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతాంగం, కార్మిక వర్గానికి వ్యతిరేక విధానాలు అమలు చేస్తోందని విమర్శించారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలను వేగవంతం చేసిందని ఆయన పేర్కొన్నారు. కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేసి పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఆశా, గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని కోరారు.అసంఘటిత రంగ కార్మికుల కోసం సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేసి, స్కీమ్ వర్కర్లను శాశ్వత ఉద్యోగులుగా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉందని విమర్శించారు. 44 కార్మిక చట్టాల్లో 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చడం కార్మికుల హక్కులను హరించడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కోడ్స్ అమల్లోకి వస్తే సమ్మె హక్కు, సంఘం ఏర్పాటు హక్కు, జీతభత్యాలపై చర్చించే హక్కులు దెబ్బతింటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, మొగుదాల వెంకటేశం, రైతు సంఘం మండల కార్యదర్శి ఈరటి వెంకటయ్య, మున్సిపల్, గ్రామపంచాయతీ, హమాలి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

